క్లుప్తంగా

నీటి సరఫరా నిలిపివేత

మునుగోడు: మునుగోడులో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంచి నీటి పైపులైన్ మారుస్తున్నందున ఆదివారం, సోమవారం నీటి సరఫరా నిలివేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి శనివారం తెలిపారు. రెండురోజులు కృష్ణా నీటి సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

టీఆర్పీ జిల్లా లీగల్ కన్వీనర్‌గా నరేష్‌కుమార్



నకిరేకల్: తెలంగాణ రిపబ్లికన్ పార్టీ (టీఆర్పీ) జిల్లా లీగల్ కన్వీనర్‌గా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన పోతుల నరేష్ కుమార్ నియామకమయ్యారు. ఈమేరకు శనివారం ఆ పార్టీ రాష్ట్ర అ ధ్యక్షుడు నక్క యదీశ్వర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: మండల కేంద్రానికి చెందిన బొజ్జ సైదమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు సైదులు రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశాడు. అదే విధంగా మునుగోడు మండలంలోని జమస్తాన్‌పల్లి గ్రామానికి చెందిన అందుగుల చిన్న సాయిలు మృతి చెందగా ఆ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, జర్నలిస్టు జాజుల స్వామి గౌడ్ రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.

బీజేపీ మండల నూతన కార్యవర్గం నియామకం

కేతేపల్లి: కేతేపల్లి మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ శనివారం ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా ఇరుగుదిండ్ల పద్మ, కూర్శెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వీరబోయిన నాగయ్య, గోపనబోయిన కృష్ణ, సమ్మెట విజయలక్ష్మి, నూకల సంధ్య, కోశాధికారిగా తోటి అఖిల్‌తోపాటు కార్యదర్శులను ఎన్నుకున్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న సాగర్

నల్లగొండ టౌన్: ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ అన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 15 వరకు జీపు జాతాలు, సైకిల్ మోటార్ ర్యాలీలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించాలన్నారు. సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ 16వ తేదీ నుంచి 19 వరకు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. సమావేశంలో వీరెపల్లి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, ఊర్మిల పాల్గొన్నారు.

ప్రశాంతంగా టీఎస్ఆర్‌జేసీ

నల్లగొండ : నల్లగొండలో 33 కేంద్రాల్లో శనివారం నిర్వహించిన టీఎస్ఆర్‌జేసీ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని డీఈఓ భిక్షపతి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు 6,759 మంది విద్యార్థులు హాజరయ్యారని.. 1090 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

పేదల హక్కుల సాధనకు సీపీఐ పోరాటం

నార్కట్‌పల్లి : పేదల హక్కుల సాధనకు సీపీఐ ఉద్యమిస్తోందని ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలంలోని పల్లెపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను గ్రామశాఖ కార్యదర్శి నర్సింహ ఆవిష్కరించారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

వేతనాల పెంపు ఒప్పందం

చిట్యాల: పట్టణంలో రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, వర్కర్స్‌కు వేతనాల పెంపు ఒప్పందం చేసుకున్నట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైస్ మిల్ డ్రైవర్‌కు నెలకు రూ.2,250 పెంపు, కూలీలకు 12 గంటల పనికి రోజుకు రూ.60, 8 గంటల పనికి రూ.40 ఇచ్చేవిధంగా యాజమాన్యం ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గ్రంథాలయానికి కొత్తరూపు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లిలో గ్రామ యువకులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయ సమాచార కేంద్రం ఇటీవల 20 ఏళ్లను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ పలువురు దాతల సహకారంతో గ్రంథాలయ భవనానికి పాఠకులను ఆకట్టుకునేలా అందమైన వాల్ పెయింటింగ్ వేయించాడు. గ్రంథాలయం బయటి వైపు గోడలపై గ్రంథాలయ వైతాళికులు వట్టికోట అళ్వార్, రంగరాజన్ చిత్రాలతో పాటు పుస్తకాలతో కూడిన చిత్రాలను వేయించారు.





గుండ్రాంపల్లి గ్రంథాలయం గోడలపై పాఠకులను ఆకుట్టుకునే విధంగా వేసిన చిత్రాలు



గుండ్రాంపల్లిలోని గ్రంథాలయంలో పాఠకులు

మునుగోడు అభివృద్ధే లక్ష్యం



గట్టుప్పల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి శంకుస్థాపన చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల్: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో చేపట్టనున్న పీహెచ్‌సీ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.25లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. తేరట్‌పల్లి గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయం తృతీయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడ నిర్మించాలనే దానిపై మండల కేంద్రం నమూనాను తీసుకురావాలని ఆర్డీఓ శ్రీదేవికి సూచించారు. కాగా.. సర్వేయర్ బదిలీపై వెళ్లాడని, ఇక్కడికి వచ్చే మరో సర్వేయర్ రావడం లేదని దీంతో మండలంలో ఇబ్బందిగా ఉందని ఆర్డీఓ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ తో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతానన్నారు. ఎమ్మెల్యే వెంట కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ మాధవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, కంచుకంట్ల సంపత్, దండు యాదగిరి రెడ్డి, రావుల రమేష్, సామల యాదయ్య, నామని బుచ్చయ్య, భీమగాని మల్లేశం, పగిళ్ల యాదయ్య, కార్యదర్శి షఫీ ఉన్నారు.

దొంగతనాల నివారణపై అవగాహన

నల్లగొండ: వేసవిలో పెళ్లిల్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇంట్లో ఆభరణాలు పెట్టొద్దని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. చోరీ బారిన పడకుండా ఉండేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆయన నల్లగొండలోని ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రయాణ సమయాల్లో గుర్తు తెలియని వారు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. ఎవరిపై అయినా అనుమానం వస్తే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ

పనులు త్వరితగతిన పూర్తిచేయలేకపోతున్నారు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను మంజూరు చేయించిన రూ.30కోట్ల అభివృద్ధి పనులే ఇప్పుడు చేస్తున్నారని, అవి కూడా త్వరితగతిన పూర్తి చేయలేకపోతున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చండూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయన్నారు. ఇది ఫెయిల్యూర్ ప్రభుత్వమని, రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రూ.కోటి నిధులతో క్యాంపు కార్యాలయం కడితే శిలాఫలకం తీసేసి, మళ్లీ రూ.కోటిన్నర వెచ్చించి అనవసర మరమ్మతులు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ ఉన్నది ఉన్నట్టు వాట్సాప్‌లో పెడితే జైల్లో వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాదగోని వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు సతీష్, మహిళా అధ్యక్షురాలు సువర్ణ, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.



చండూరులో గుంతల రోడ్డును పరిశీలిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నకిరేకల్ మండలం చందంపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు సమ్మర్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి శిక్షణ అందివ్వడం అభినందనీయమన్నారు. ఇంగ్లిష్ ఫ్లూయెన్సీ కోచ్ బీకేరెడ్డి మాట్లాడుతూ.. ఫిజికల్ మెమోరీ ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. పిల్లలు శారీరక కదలికల ద్వారా భాషను నేర్చుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నూకల రఘునందన్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ మునుగోటి ఎస్తేర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైండ్, సెల్ఫ్ టాక్‌తో ఇంగ్లిష్ సులభంగా మాట్లాడొచ్చు

నల్లగొండ: మైండ్ టాక్, సెల్ఫ్ టాక్, క్రాస్ టాక్ పద్ధతితో ఇంగ్లిష్ సులభంగా మాట్లాడొచ్చని కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ బోధకుడు బీకే రెడ్డి అన్నారు. నల్లగొండలోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం టీఎస్ యూటీఎఫ్, తెలంగాణ పౌర స్పందన వేదికల ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ ఇంగ్లిష్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంగ్లిష్‌ను మైండ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆ భాషపై పట్టు సాధించవచ్చన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభమైనా ఇంగ్లిష్ మీడియం పరిస్థితులు కనిపించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారని, ఈ సమస్యను అధిగమించుటకు ఇంగ్లిష్ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, నర్రా శేఖర్ రెడ్డి, పాల్వాయి అంజిరెడ్డి, రెడ్ల సైదులు, గేర నర్సింహ, రమాదేవి, వెంకన్న, మధుసూదన్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

సూచిక బోర్డులేవీ!



మాధారంకలాన్ పరిధిలో జాతీయ రహదారిపై కనిపించని లైట్ రిఫ్లెక్షన్ హెచ్చరిక బోర్డులు



వంగమర్తి వద్ద జాతీయ రహదారిపై ఊడిపోయిన స్టీల్ రెయిలింగ్

- 365 జాతీయ రహదారిపై కనిపించని హెచ్చరిక బోర్డులు
- నిత్యకృత్యంగా మారుతున్న రోడ్డు ప్రమాదాలు

శాలిగౌరారం: మండలంలోని వంగమర్తి, మాధారంకలాన్, పెర్కకొండారం గ్రామాలమీదుగా ఉన్న 365వ నంబర్ జాతీయ రహదారి ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. ఈ రోడ్డులో మూలమలుపుల వద్ద వేగ నియంత్రణ, తదితర సూచిక బోర్డులతో పాటూ ప్రమాద హెచ్చరిక బోర్డులు, బ్రిడ్జిలపై నిర్మించిన ఫుట్‌పాత్ గైడ్‌వాల్స్ వద్ద లైట్ రిఫ్లెక్షన్ చేసే బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈనెల 6న మద్యం మత్తులో అతివేగంగా కారును నడిపిన వ్యక్తి మాధారంకలాన్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కట్టంగూరు మండలానికి చెందిన ఇద్దరు యువకులు మృతిచెందిన విషయం విదితమే. ఇదే కాకుండా ఇలాంటి సంఘటనలు అనేకంగా జరుగుతుండటంతో ఈ జాతీయ రహదారిపై ప్రయాణించాలంటేనే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ప్రమాదాల నివారణకు అన్ని రకాల బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు, పోలీసులు నిత్యం వాహనాల తనిఖీలు చేపట్టి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్య ధోరణితోనే రోడ్డు ప్రమాదాలు




జాతీయ రహదారుల నిర్వాహణ అధికారులు, పోలీసుల నిర్లక్ష్య ధోరణితోనే 365వ నంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారిపై ఎలాంటి బోర్డులు లేకపోవడంతో వాహనదారులు వేగంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల నివారణ కోసం ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలి.

– యంపల్ల పురుషోత్తంరెడ్డి, ఊట్కూరు, శాలిగౌరారం మండలం

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్: రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం అన్నారు. శనివారం నల్లగొండలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 5 డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పీఆర్సీ అమలు ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం 30 మంది పెన్షనర్ల జన్మదినం సందర్భంగా వారిని సన్మానించారు. అదే విధంగా పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 26 మంది భారతీయులకు, ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన మురళినాయక్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, రంగయ్య, ఆంజనేయులు, సుధాకర్, పుల్లయ్య, శేషారెడ్డి, రఘునాథం, రమేష్, కేశవాచారి, రవిప్రసాదరావు, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, బాలరాజు, భిక్షం పాల్గొన్నారు.



పెన్షనర్లను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

జనాభా ప్రాతిపదికన పదవులు ఇచ్చేలా చూడాలి



జానారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేతేపల్లి: యాదవులకు జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు ఇచ్చేలా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని యాదవ హక్కుల పోరాట సమితి నేతలు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని కోరారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారిలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు, ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుగుడు రవి, బయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్ ఆలోచన విరమించుకోవాలి

నల్లగొండ టౌన్: రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్ ఆలోచన విరమించుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబిల్ స్కోర్ నిబంధనతో లక్షలాది మంది నిరుద్యోగులు ఈ పథకానికి దూరం కానున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వడ్డెకాని మల్లేష్, పట్టణ అధ్యక్షుడు పాలాది కార్తిక్, మల్లికంటి చంద్రశేఖర్, గద్దపాటి రఘువరన్, నాగయ్య, యాదగిరి, రాము పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

నకిరేకల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడోజు వెంకటేశ్వర్లు, బీవీ చారి కోరారు. శనివారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.6వేల కోట్లు కేటాయించి 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించందన్నారు. దాదాపు 16 లక్షల మంది యువత దరఖాస్తు చేసుకున్నారని, స్వీకరణ పూర్తయ్యాక నేడు సిబిల్ స్కోర్ నిబంధన విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న మల్లం మహేష్

సీపీఐ బలోపేతంతోనే పేదలకు ప్రయోజనం

మర్రిగూడ: సీపీఐ బలపడితేనే పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కార్యకర్తలు సీపీఐ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా వడ్డెమాను వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా జర్పుల రామరాజులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రఘుమయ్య, వెంకట్రామ్, మారయ్య, పెద్దయ్య, సత్తయ్య, భిక్షపమ్మ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రావణ్‌కుమార్, పజ్జూరి వెంకట్‌రెడ్డి, లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేష్, ఏర్పుల చిన్న, పాల్వాయి భాస్కర్‌రావు ఉన్నారు.

ఎన్జీ కాలేజీలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీలో 2025–2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. శనివారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్మిషన్లు పొందడానికి దోస్త్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవికుమార్ మాట్లాడుతూ కళాశాల 11 గ్రూపుల్లో డిగ్రీ ఆఫర్ చేస్తోందని.. వివిధ కోర్సుల్లో మొత్తం 1560 సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్స్ రాజశేఖర్ 9985824737, నాగరాజు 9394738401 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మర్రిగూడ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు పాల్వాయి జగత్‌రెడ్డి, యాదగిరిరావు, రాములు, ప్రవీణ్‌కుమార్, కృష్ణయ్య, జీవరత్నం, మేరి, రంగనాయకమ్మ, పూర్వ విద్యార్థులు ఎరుకల నిరంజన్ గౌడ్, కొన్రెడ్డి గిరి, కొడాల వెంకట్‌రెడ్డి, వడ్డె వెంకటేష్, మాదగోని శ్రీను, కొంపెల్లి నాగరాజు, ముద్దం గణేష్, భిక్షం పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో శనివారం 2000–21 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులు కనకమహాచారి, రామకృష్ణ, మల్లికార్జున్, వెంకటయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు నకిరేకంటి వెంకటేశ్వర్లు, నర్సింగ్ రాములు, దయాదుల పిచ్చిరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, నర్సింగ్ సుధీర్, కోన సైదులు, రాజు, సైదాచారి పాల్గొన్నారు.



మర్రిగూడ: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

రోడ్డును కమ్మేసిన కంపచెట్లు





చిన్నకాపర్తి-ఇప్పర్తి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు

చిట్యాల: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు సర్కారు కంపచెట్లతో మూసుకుపోయాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆరెగూడెం గ్రామానికి వెళ్లే దారి నుంచి చిన్నకాపర్తి మీదుగా వెళ్లే ఇప్పర్తి రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగాయి. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే క్రమంలో వాహనదారులకు కంపచెట్లు గుచ్చుకుంటున్నాయి. ఈ రోడ్డుపై రెండు వాహనాలు ఎదురెదురుగా వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

20న దేశవ్యాప్త సమ్మె

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణలు కోరారు. శనివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, రవీందర్, మహేష్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీరారెడ్డి